**కథ**

# యవనిక

సాయంత్రం ఐదు గంటలైంది.

మూడో అంతస్తు కిటికీ దగ్గర నిలబడి రోడ్డుపై వచ్చే పోయే వాళ్ళను చూస్తున్నాను. ఇటువంటి సమయంలో చాలా బిజీగా వుండే నేను ఈరోజు తీరుబడిగా నిలబడి అలా చూడటం నాకే వింతగా వుంది. తల ఎత్తి ఆకాశంలోకి చూశాను.

ఉదయం నుంచి ఆకాశం మబ్బుపట్టి వుండటం వలన సూర్యుడు కనబడలేదు. సాయంత్రం అయ్యేకొద్దీ సూర్యుడిని లోకం చూడటానికి అనుమతిస్తున్నట్టు మబ్బులు పక్కకు తొలుగుతున్నాయి.

బొమ్మల్లా కనబడే మనుషులు, వేగంగా పోయే కార్లు, ఇంత ఎత్తు నుంచి తమాషాగా కనబడుతున్నాయి.

నేను అప్పుడే ప్రపంచాన్ని చూస్తున్నవాడిలా కనబడేదాన్నంతా చూస్తున్నాను.

ఎప్పుడూ పని.. పని అంటూ ఏమీ పట్టించుకోని నేను, ఇప్పుడు యిక్కడ ఎందుకు నిలబడ్డానో నాకే తెలియడం లేదు.

ఉదయం ఆఫీసుకు వచ్చిన దగ్గర నుంచి నా మనసు అలాగే వుంది. ఏవో ముఖ్యమైన కాగితాలపై సంతకాలు చెయ్యడం తప్ప మరే పని ముట్టుకోలేదు. అసలెందుకు నా మనసు యిలా వుంది? దూరంగా రోడ్డుమీద కనబడుతున్న బస్‌స్టాప్‌లో ఒకమ్మాయి నిల్చుని వుంది.

దూరం నుండి ముఖకవళికలు కనబడకపోయినా ఆమె కట్టుకున్న పసుపురంగు చీర బాగా కనబడుతోంది. యింతలో ఆ అమ్మాయి ముందు ఆటో ఆగడం ఆమె ఎక్కి వెళ్ళిపోవడం కనబడుతోంది. బస్సుకోసం చూసి... చూసి... విసుగెత్తి వెళ్ళిపోయుంటుంది. సౌజన్య కూడా అలాగే నాకోసం చూసి... చూసి...

నేను తల విదిల్చాను.

ఎందుకు ఉదయం నుంచి నన్ను సౌజన్య ఆలోచనలు వేటాడుతున్నాయి. ఉదయం ఆఫీసుకు వస్తూంటే ట్రాఫిక్ జామ్ అయినప్పుడు పక్కనే ఆగిన బస్సులోంచి కనపడిన పసుపురంగు చీర కట్టుకున్న అమ్మాయి సౌజన్యేనా? ఈ అనుమానం ఉదయం నుంచీ వేధిస్తోంది.

మబ్బుపట్టిన వాతావరణమా?

ఈ పదేళ్ళలో ఎన్నిసార్లు మబ్బుపట్టలేదు!

రాత్రి సౌగంధికి, నాకు జరిగిన ఘర్షణ ఆ మాటకొస్తే మేమిద్దరం ఘర్షణ పడకపోతేనే ఆశ్చర్యపోవాలి.

''మే ఐ కమిన్‌సర్'' నా అసిస్టెంట్ అడుగుతున్నాడు.

నేను ఆలోచనల్లోంచి, కిటికీ దగ్గర నుండీ కూడా ఇవతలికి వచ్చాను.

''సార్ మీరు సంతకాలు పెడితే పోస్ట్‌కు పంపిస్తాను'' అన్నాడు.

''అలాగే. అవి అలా పెట్టు. రేపు ఎలాగు అది వారం పోస్ట్‌లో వెళ్ళవు'' అన్నాను.

అతని మొహంలో ఆశ్చర్యం కొట్టొచ్చినట్టు కనబడింది. మా ఆఫీసులో ముఖ్యంగా నా పనిలో 'రేపు, తర్వాత' అనే పదాలు లేవు. పైగా సాయంత్రం ఆరు గంటలవుతూండగా నేను ఆఫీసులోనే వుండి ఏం చేస్తాను అనేది అతని అనుమానం.

''నువ్వింక వెళ్ళవచ్చు. క్రింద రహీమ్ వుంటాడు కారు తాళాలు ఇచ్చి వెళ్ళమను'' అన్నాను.

అతను వెళ్ళిపోయాడు.

టేబుల్ సొరుగులో ఎప్పుడో పెట్టిన సిగరెట్టు పెట్టె, లైటరు తీసుకున్నాను. మళ్ళీ కిటికీ దగ్గర నిలబడి సిగరెట్ కాల్చుకోసాగాను. రహీమ్ వచ్చిన అలికిడి అయింది. నేను ఇటు తిరిగాను. నేను ఊహించినట్టే రహీమ్ ఆశ్చర్యపోయాడు.

''సార్ కారు తాళాలు తెమ్మన్నారుట'' అన్నాడు.

''అవును. నేనింకా ఆఫీసులోనే వుంటాను. రేపు ఉదయం ఇంటికిరా...'' అన్నాను.

''అలాగే సార్'' కారు తాళాలు టేబుల్‌పై పెట్టి రహీమ్ వెళ్ళిపోయాడు.

నేను మళ్ళీ కిటికీ వైపు తిరిగాను. వీధి దీపాలు, షాపుల్లో దీపాలు ఒక్కొక్కటి వెలుగుతున్నాయి. ఇంక నన్ను నా ఆలోచనల్లోంచి భంగపరిచే వాళ్ళెవరూ లేరు. మరో సిగరెట్టు వెలిగించి చాలా తృప్తిగా కాల్చుకోసాగాను. రోడ్డుమీద స్కూటర్ పైన భర్త నడుము చుట్టూ చేయివేసి కూర్చున్న అమ్మాయి, ఆమె కట్టుకున్న పసుపురంగు చీర మళ్ళీ నన్ను గతంలోకి లాగుతున్నాయి.

దాదాపు పన్నెండు సంవత్సరాల క్రితం జరిగిన సంఘటనలు ఈరోజెందుకో మరీ మరీ గుర్తుకొస్తున్నాయి.

ఒక రాత్రి ఏమీ తోచక సినిమా చూసి ఇంటికి వచ్చేసరికి వర్షం కుంభవృష్టిగా కురవసాగింది. ఆ వాతావరణం చూసేసరికి కారు రిపేరులో వున్నప్పుడు సినిమాకు రాకూడదనే భావం పదే పదే కలిగింది. వర్షం కాస్త తగ్గగానే బస్టాప్‌కు నడక సాగించాను. దాదాపు నన్ను రాసుకుంటూ కాస్త ముందుకు వెళ్ళి ఆగింది ఒక కారు. అందులో నుండి తల బయట పెట్టి, ''మీరా... కాదా... అనుకుంటూ వస్తున్నాను. రండి, డ్రాప్ చేస్తాను'' అంటున్నాడు కులకర్ణి.

''అబ్బే... ఫర్వాలేదు'' అన్నాను మొహమాటంగా.

''అయ్యో దీనిలో మొహమాటపడడానికి ఏముంది. రండి''

నేను తప్పేది లేక ఆ కారెక్కాను. అది చాలా పెద్దపొరపాటని ఆ తర్వాత చాలా అంతస్తులు ఎక్కాకగాని తెలియలేదు.

''ఎలావుంది ఆఫీసు?'' అడిగాడు కులకర్ణి.

''బాగానే వుంది. ఈమధ్య రాలేదేం...''

''ఈమధ్య మా ఆఫీసులో పని ఎక్కువగా వుంటోంది. అందుకే రాలేదు''

అతను ఆదర్శ ఎకౌంట్స్‌లో ఆడిటర్. ఆఫీసుకు ఐదారు సార్లు వచ్చాడు. అలా పరిచయం.

''మా ఇంటికి వస్తానని రానేలేదు. మీ ఆంటీ ఐదారుసార్లు గుర్తుచేసుకుంది.''

చచ్చాం... ఈ ఆంటీ ఎవరు?

''ఆమధ్య మా పెద్దబ్బాయి వచ్చినప్పుడు మిమ్మల్ని టీకి పిలుద్దామనుకున్నాం. మీరు ఊళ్ళో లేరని తెలిసింది''

అప్పుడర్థమైంది, ఆంటీ అంటే వాళ్ళ శ్రీమతి అని.

''మీరు బాగా బిడియస్తుల్లా వున్నారే...'' నవ్వాడు కులకర్ణి.

నాకు చిరాకొచ్చింది. ఎందుకు మాటిమాటికి నవ్వుతాడు.

ఈ కులకర్ణికి నా వయసు కొడుకులున్నారు. అతనితో స్నేహమంటే కొంచెం ఇబ్బందిగానే వుంటుంది. కానీ ఒక్కొక్క పరిస్థితిలో మనకెంత ఇబ్బందిగా వున్నా కొందరితో మాట్లాడక తప్పదు.

ఇంతలో కారు వాళ్ళ ఇంటిముందు ఆగింది.

''అరె.. ఇక్కడికి వచ్చామేమిటి?'' అడిగాను.

''ఫర్వాలేదు. కాస్సేపు కూర్చుని వెడుదురు గాని''

వాళ్ళు బలవంతం చెయ్యడంతో అక్కడే

భోంచేశాను. కులకర్ణి యింట్లో దిం ం. మాధ వన్ వద్దంటున్నా వద్దని చెప్పి మీద నా గదిలోకి వెళ్ళిపోయాను. కారు తా ఖ కనబడ్డాయి. నేను సినిమాకు వెళ్ళగానే వె నిక్ కారు తీసుకువచ్చి యిచ్చాడుట.

★ ★ ★

''రావచ్చా లోపలికి'' తలుపు ర్తిగా తీసి అడుగుతున్నాడు కులకర్ణి.

''రండి... రండి'' ఆహ్వానించాన

''ఏమిటి చాలా రోజుల తర్వాత మా ఆఫీసుకు వచ్చారు'' అడిగాను.

''ఈరోజు పని వుంది. అలాగే మ్మల్ని కలుసుకోవచ్చని వచ్చేసాను. మీర బిజీగా వున్నారా?''

''అదేం లేదు. రొటీన్ వర్క్''

''ఈ సాయంత్రం హోబలరావుగారింట్లో పార్టీ. వస్తున్నారుగా'' అ డు.

''అరే నాకు ఆ మాటే గుర్తులే . నిజంగా ఈవేళేనా?''

''ఈరోజే. నాకు బాగా గుర్తు'' తను జేబులోంచి కార్డుతీసి యిచ్చాడు.

''నాక్కూడా ఇన్విటేషన్ వచ్చిం . ఎక్కడో పెట్టేసాను'' అన్నాడు.

''ఫర్వాలేదు. అన్నట్టు మా కా రిపేరులో వుంది. మీ ఆంటీ, నేను మీ కా లో వస్తాం. అభ్యంతరం లేదుగా''


''తప్పక రండి''

సాయంత్రం పార్టీకి బయలుదేర . కులకర్ణి, భార్య మా ఇంటికి వచ్చారు.

అలా ఆటోలోనే పార్టీకి వెళ్ళొచ్చు కదా!

కారు అహోబలరావుగారి ఇ టిముందు ఆగింది. ఆయన చాలా అట్టహ ంగా వచ్చి మమ్మల్ని పలకరించాడు. పార్టీకి చాల మంది వచ్చినట్టున్నారు. అహోబలరావుగారి ఇ చాలా విశాలంగా వున్న తోటలో అందంగా ఏ ది. వాళ్ళు డబ్బున్న వాళ్ళని తెలుసుగాని, ఇం డబ్బున్న వాళ్ళనుకోలేదు. చెట్టుకు చిన్న చిన్న బల్బులు వేలాడుతూ గాలికి తమాషాగా కదులుతున్నాయి. చాలా మంది చిన్నగా కబుర్లు చెప్పుకుంటున్నారు. ఆయన చూస్తే చాలా పెద్దవాడిలా వున్నాడు, ఇంత చిన్న కూతురు వుంటుందా? పుట్టినరోజుకు ఇంత అట్టహాసం అనవసరం అన్పించింది.

అహోబలరావుగారు ఒకమ్మాయిని వెంటబెట్టుకు వచ్చారు.



''మా అమ్మాయి సౌగంధి'' అని పరిచయం చేశారు.

''హలో!''

''హలో! నా పేరు తేజకీర్తి. ఇక్కడే ఇంజనీరుని'' అన్నాను.

''మీరు మాట్లాడుతూ వుండండి'' అంటూ ఆయన వెళ్ళిపోయారు.

''మీరు ఇక్కడే ఉద్యోగం చేస్తున్నారా?'' అడిగింది.

''ఆ... హిమాలయా కన్‌స్ట్రక్షన్స్‌లో ఇంజనీర్ని. మీరు?''

ఉద్యోగం చేయవలసిన అవసరం ఆమెకు లేదు. అయినా అడిగాను.

''ఎం.ఎ అయింది. ఉద్యోగం చేస్తానంటే వద్దన్నారు డాడీ''

ఆమె మాట్లాడుతుంటే, నవ్వుతుంటే చెవులకి, మెడకి వున్న ఆభరణాలు మెరుస్తున్నాయి. వజ్రాలు కాబోలు. ఆమె యింకా మాట్లాడేదేమో

**ఈరంకి ప్రమీలారాణి**

తన ఫ్రెండ్స్ రావడంతో వెళ్ళింది.

దూరంగా నిలబడి సౌగంధి స్నేహితులతో మాట్లాడుతోంది. సౌందర్యం, ఐశ్వర్యం కలిపి తయారుచేసిన ఆ యువతి చాలామందిని ఆకర్షిస్తోంది.

బఫే మొదలైంది. ఇటువంటి పార్టీలు నాకు చిరాకు. కూర్చుని తినడానికి వీలుగా వుండదు. ప్లేటు బరువుగా వుంటుంది. తొందరగా తినడానికి వీలుగా కొద్దిగా కొన్ని రకాలే వేసుకుని తినడం ప్రారంభించాను. కులకర్ణి, భార్య చాలామందితో మాట్లాడేస్తున్నారు. నిజంగా వారందరితో వీళ్ళకి పరిచయం వుందో లేదో తెలియదు. ఆ పార్టీలో ఒంటరిగా వున్నది నేనే.

''హలో!'' ప్రక్కకు చూశాను.

కళ్ళకు కాస్త పెద్దదన్పించే కళ్ళజోడుతో ఎవరో అమ్మాయి.

''మీరు ఒంటరిగా వున్నారన్పించి ఇలా వచ్చాను. ఇక్కడ నిలబడితే మీకేమైనా అభ్యంతరమా?''

''అదేం లేదు. ఈ పార్టీలో నాకు ఎక్కువ తెలుసున్న వాళ్ళు లేరు''.

''మీరు అహోబలరావుగారి ఆఫీసులో పనిచేస్తారా?''

''లేదు. హిమాలయా కన్‌స్ట్రక్షన్స్‌లో ఇంజనీరుని. ఈయన మా నాన్నగారికి తెలుసు. అందువలన వచ్చాను. మీరు వారమ్మాయి స్నేహితులా. అన్నట్టు నా పేరు తేజకీర్తి'' అన్నాను.

''కాదు. తను కాలేజీలో మాకు ఏడాది సీనియర్. నేను డైలీలో రిపోర్టరును. పేరు యశో''

''యశా! అదేం పేరు?'' అనవసరంగా మాట్లాడానని అనుకునే నేను చప్పున అనేశాను. ఆమెకు కోపం వస్తుందేమో అనుకున్నాను. కానీ ఆమె చిన్నగా నవ్వుతూ-

''పేరు యశోద. అది పాతకాలం పేరు అన్పించి ఇలా మార్చుకున్నాను. యశ అంటే కీర్తి. మీ పేరులో సగం నాదే'' నవ్వేసింది.

నేను ఉలిక్కిపడ్డాను. అమ్మో ఈ అమ్మాయి

చాలా చురుకైనది. కాస్త జాగ్రత్తగా మా డాలి.

''మీ ఆఫీసు బషీర్‌బాగ్‌లో వుం కదూ!'' అడిగింది.

''అవును''

''నేను చూడడానికి రావచ్చా. ఆ బి ంగ్ నాకు చాలా నచ్చింది''

''తప్పక రండి'' నా విజిటింగ్ కార్డ చ్చాను.

పార్టీ పూర్తయి ఇంటికి వెళ్ళేసరికి ప లో నాన్నగారు ఏవో పేపర్లు పంపించారని, అ లాయర్ గంగాధరంగారికి ఇవ్వమని చెప్పారని ాధవన్ చెప్పాడు. మర్నాడు ఆ కాగితాలు చ్చుకుని లాయర్‌గారింటికి బయలుదేరాను. ఆ యన ఊరిబయట కొత్తగా కడుతున్న కాల నీలానగర్‌లో వుంటున్నారు. ఆ ఎండ వేళ ఆయన ఇల్లు వెతుక్కుంటూ వెళ్ళేసరికి నాకు చాలా అలసట అన్పించింది. ఇల్లు మామూలుగా, నిరాడంబరంగా వుంది. నేను వెళ్ళి తలుపు తట్టేసరికి చిన్నగా పాట విన్పిస్తోంది.

''మీరెవరో ఏ వూరో... ఎందుకు వచ్చారో... కొంచెం చెబుతారా...''

ప్రక్కనుంచి సంగీతం విన్పించడం లేదు కాబట్టి ఎవరో ఇంట్లోవాళ్ళే పాడుతున్నారు.

''ఎవరు కావాలండి?'' పాటపాడిన అమ్మాయే తలుపు తీసి నన్ను అడిగింది.

''లాయరుగారున్నారా?''

''లోపలికి రండి...''

ఆమె నన్ను ర్చో బెట్టి మం ీళ్ళు ఇచ్చింది.


''నాన్నగారు యటికి వెళ్ళారు. రావడాని రెండు మూడు గంటలు కా చ్చు''

''అలాగా. ఆ విషయ చెబితే నేను వెళ్ళిపోయేవాడినిగా...''

''కానీ... ఎండ ఎక్కువగా వు ి. కాస్త మంచినీళ్ళు తాగి వెడతారని లోపలికి ఆహ్వానించాను''

అనవసరంగా మాట్లాడినందుకు నాక్కాస్త మొహమాటం అన్పించింది. నేను నా పరిచయం చేసుకొని, లాయరుగారు వున్నప్పుడు మళ్ళీ వస్తానని వచ్చేసాను.

చెయ్యి చురుక్కుమనడంతో సిగరెట్టు విసిరేసాను. గమనించలేదు కానీ, బాగా రాత్రయ్యింది. ఇంక యింటికి వెళ్లడం మంచిది. ఆఫీసులో నుంచి బయటపడి కారులో ఇంటికి వెడుతున్నా. యిలా మనసు చిరాగ్గా వున్నప్పుడు సరదాగా గడపడానికి నాకు స్నేహితులు కూడా లేరు. 'స్నేహం' అంటే మళ్ళీ కులకర్ణి గుర్తుకు వచ్చాడు. ఆ పార్టీ అయిన తర్వాత కులకర్ణి పని వున్నా లేకపోయినా నన్ను కలుస్తుండేవాడు. నాకు కొంత నచ్చకపోయినా ఆ విషయం ఎలా చెప్పాలో తెలియక ఆయన్ను భరించేవాడిని. ఇటు మా కేసు విషయాలు మాట్లాడటానికి లాయరుగారింటికి తరచూ వెళ్ళవలసి వచ్చింది. వెళ్ళిన ప్రతీసారీ వాళ్ళమ్మాయి సౌజన్య కన్పించేది. మాట్లాడకపోయినా చిరునవ్వు, కళ్ళతోనే పలకరింపు అయిపోయేవి. చూసిన ప్రతీసారీ ఆమెను మాట్లాడించాలన్పించేది.



నాన్నగారి దగ్గర నుండి ఉత్తరం వచ్చింది. ఎప్పుడూ మామూలు విషయాలు మాత్రమే రాసే ఆయన రెండు మూడు పెళ్ళి సంబంధాలు గురించి రాస్తూ నువ్వు ఈ సంవత్సరమైనా ఒక ఇంటివాడివి కావాలని రాశారు. ఈమధ్య నేను చూసిన పెళ్ళి మా ఆఫీసులో పనిచేసే మోహన్‌ది. అతను పెళ్ళి బట్టల్లో అందంగా వున్నాడు. నాకు నేనే అందంగా పెళ్ళిబట్టల్లో కన్పిస్తున్నాను. మరి పె కూతురు సౌ...సౌ...సౌజన్య. ఇంతవరకూ మ సులో అస్పష్టంగా వచ్చిన ఆలోచనకి ఒక రూ వచ్చినట్టయింది.

ఆలోచనల్లోనే ఇంటికి చేరుకున్నాను. ఇంట్ ఎవరూ లేరు. నన్నెవరూ డిస్టర్బ్ చెయ్యకుండా గదిలోకి పోయి తలుపు వేసుకున్నాను. మబ ల్లోంచి చంద్రుడు కాంతివంతంగా ప్రకాశిస్తూ మబ్బుల్లోకి పోయినప్పుడు దిగాలు పడుతూ న్నాడు. నా మనసు కూడా అలాగే గతంలోకి వెడి ఉత్తేజితమవుతూ, వర్తమానంలోకి వస్తే బాధ డుతూ వుంది.

★ ★ ★

ఆరోజు సాయంత్రం ఏం తోచలేదు. మాధవన్ ఏవో సరుకులు కావాలంటే షాపింగ్‌కి బయలుదేరాను.

''హలో'' వెనుక నుంచి ఎవరో పలకరించారు. తిరిగి చూస్తే సౌజన్య.

''హలో!'' నేను పలకరించాను. ''షాపింగ్ అయిపోయిందా?''

'' ఆ... ఇక్కడ మా ఫ్రెండ్ ఇల్లు వుంటే యిలా సరుకులకోసం వచ్చాను'' అంది.

''అలాగా... నాన్నగారు ఎలావున్నారు?''

''బాగానే వున్నారు. మీరు రాలేదని అనుకున్నారు''

''మీ ఇంటికి రావాలంటే చాలాదూరం... ఇంకో ఊరు వచ్చినట్టే''

''ఇప్పుడిప్పుడే రోడ్లు వేస్తున్నారు. ఇంకో ఆరునెల్లో ఏ శ్రమా లేకుండా రావచ్చు''

''అయితే మా కేసు సంగతి తెలియడానికి ఇంకో ఆరు నెలలు పడుతుందన్నమాట''

''భలే అర్థం చేసుకున్నారే! కేసు విషయం కాకపోతే మా ఇంటికి రాకూడదా''

నేను ఉలిక్కిపడ్డాను. ఆ ఆహ్వానం వెనకాల ఏ అర్థం లేదా?

ఇద్దరం బయటికి వచ్చేసాం.

''రండి... డ్రాప్ చేస్తాను''

''వద్దు... రోడ్లు వేస్తున్నారుగా, కారు ఇంటి దాకా రాదు. బస్సులో వెళతాను'' అంటూ ఆమె వెళ్ళిపోయింది.

సౌజన్య మాట్లాడుతుంటే మనసులో మంచి గంధ పరిమళంలా వుంటుంది. ఇది నాకు పూర్వం లేని అనుభవం. కారు డ్రైవ్ చేసుకుంటూ బయలు

## రోజా ద్విపాత్రాభినయం

**రోజా ద్విపాత్రాభినయంతో తెలుగు ప్రేక్షకుల ముందుకి రాబోతోంది. కన్నడ చిత్రం 'కొట్టయ్ మరియమ్మనొని 'అమ్మోరు తల్లి'గా తెలుగులో నిర్మిస్తున్నారు. దేవతామూర్తిగా రెండు విభిన్నమైన పాత్రల్ని పోషిస్తున్న రోజాతో పాటు దేవయాని కూడా నటిస్తున్నారు. గ్రాఫిక్స్ ఈ చిత్రానికి ప్రత్యేక ఆకర్షణ అంటున్నారు.**

దేరాను. ఎవరో దాదాపు రోడ్డుకడ్డుగా నిం డి లిఫ్ట్ అడుగుతున్నారు. కారు ఆపాను. సౌగంధి

''కాస్త నన్ను ఇంటిదగ్గర డ్రాప్ చే ండి'' అంటూ ఫ్రంట్ డోరు తీసుకుని కూర్చు ది.

ఆ స్వతంత్రం తమాషాగా అన్పించిం

''నా కారు మధ్యలో రిపేరు వచ్చింది మెకాని క్కి ఫోన్ చేసి తీసుకువెళ్ళమని చెప్పాను. లోగా మీరు కన్పించారు'' అంది.

నేను ఆమెను పరిశీలనగా చూశాను డబ్బు, నాగరికత కలిసి స్వేచ్ఛగా, విలాసంగా ర్చున్న ట్లుంది.

★ ★ ★

''చెప్పండి. ఏదో మాట్లాడతానని న్ చేసి పిలిచి మౌనంగా వున్నారు'' అంది సౌజన

''ఇటుక, సిమెంటు కలిపి ఇళ్ళు కట్టే ఇంజనీ రునేనే. అక్షరాలు పేర్చి అందంగా మ ట్లాడ్డం తెలియని వాణ్ణి'' అన్నాను నవ్వుతూ.

సౌజన్య నవ్వి అంది- ''మీరు బాగా ఆలో చించి రెండు రోజులు పోయాక ఫోన్ చెయ్యండి'' అంటూ వెళ్ళిపోయింది.

ఆమె అలా ఎందుకు మాట్లాడిందో అప్పుడే కాదు, ఇప్పుడూ అర్థం కాదు.

ఇంటికి వచ్చేసరికి అహోబలరావుగారు, కుల కర్ణి వచ్చివున్నారు. అంత పెద్దాయన మా ఇంటికి స్వయంగా వచ్చినందుకు నేను చాలా మొహమాట పడ్డాను.

''కొత్తగా యిల్లు కట్టబోతున్నారా?'' అడి గాను.

''కాదు ఒక కుటుంబాన్ని ఏర్పాటు చేయబోతున్నారు'' కులకర్ణి అన్నారు.

''అంటే?''

''ఏమీలేదు. మా అమ్మాయి సౌగం ధిని చేసుకోమని అడగడానికి వచ్చాం'' అహోబలరావు అన్నారు.

''ఏం చేస్తున్నారు?'' సౌగంధి ఏదో పార్టీకి వెళ్ళింది. అక్కడినుంచి ఫోను.

''ఏమీ లేదు. దీపూనెందుకు తీసుకువెళ్ళావ్. వాడికి చదువు లేదా?''

''రేపు ఆదివారమేగా... వాడికైనా ఈ జీవితం అలవాటు చెయ్యకపోతే ఎలా?'' నేను ఇంట్లో వున్నాననే నిశ్చింతతో సౌగంధి ఫోన్ పెట్టేసింది.

నేను నిట్టూర్చాను. నేను ఆ ఖరీదైన వాతావర ణంలో పెరగలేదని, ఇప్పుడు ఇమడడం లేదని... సౌగంధి బాధ.

ఇప్పట్నించి క్రమశిక్షణ లేకపోతే దీపూ పాడవుతాడని నా భయం.

★ ★ ★

''మీరేనా... చాలా రోజులైంది చూసి'' అన్నాను.

మర్నాడు ప్రెస్‌మీట్‌లో యశ కన్పిం చింది. మా ఫ్యాక్టరీ నుండి కొత్త ప్రొడక్టు గురించి చెప్పడానికి ఏర్పాటు చేసిన సమావేశం అది.

''అవును... నేను గుర్తున్నానా?'' అంది యశ.

''మీరు కొద్దిగా మారారు. నా పెళ్ళికి ఆహ్వానిద్దామనుకుంటే మీరు ఆఫీసులో దొరకలేదు. ఇల్లు తెలియదు'' అన్నాను.

''పిలిచినా నేనా పెళ్ళికి వచ్చేదాన్ని కాదు'' అందామె సీరి యస్‌గా.

''అదే మిటి?''

''అవును. సౌజన్య నా స్నేహితురాలు. తనకు మీరు చేసిన అన్యాయం తెలిసి నేనా పెళ్ళికి ఎలా వస్తాననుకు న్నారు?''

''నేనేం అన్యాయం చేశాను? ఇంతా తెలిశాక మీ స్నేహితురాలు ఆరోజు అన్న మాటలు కూడా మీకు తెలిసి వుండాలి''

''ఏముంది? తన తల్లిదండ్రు

## విభిన్నమైన పాత్ర

**నమ్రతా శిరోద్కర్, మాధవన్ ప్రధాన తారాగణంగా అనంత్ మహదేవన్ నిర్మి స్తున్న 'దిల్ విల్ ప్యార్ వ్యార్' చిత్రం విడుదలకు సిద్ధమవుతోంది. ఈ చిత్రంలో హృషితా భట్ ప్రత్యేక పాత్ర పోషిస్తోంది. ఈ ప్రేమ కథా చిత్రాన్ని కొత్త కోణంలో తెరముందుకు తెస్తున్నారు.**



''మొదలుపెట్టండి మాటలు అవే స్తాయి. తెలియదంటూనే ఇంత బాగా మా డుతు న్నారు'' అంది.

''సౌజన్య! మీరు చాలా రోజులను నన్ను చూస్తున్నారు. ఒక అభిప్రాయం ఏర్పడి వుంటుంది. నాన్నగారు కూడా పెళ్ళి సంబంధాల గురించి రాస్తున్నారు''

''నా గతం గురించి మీకు తెలు ? మా అమ్మా నాన్నలది కులాంతర వివాహం. రెండేళ్ళ క్రిందట అమ్మ పోయింది. ఈ వాతా రణానికి దూరంగా వుండాలనే మేము ఊరిబ ట కాల నీలో వుంటున్నాం. నాకు ఇప్పటివరకూ ళ్ళి కాక పోవడానికి ఇదే పెద్ద కారణం. ఆ త త మా ఆర్థిక పరిస్థితి. ఈ వివరాలు మీ వాళ్ళకి చ్చకపోవ చ్చును. అందుకే ఈ ఆలోచన వదిలేయ డి. మా నాన్నగారికి తోడుగా వుండాల్సిన బాధ్య కూడా నాకుంది''

''ఎందుకు నచ్చదు. నేను నాన్నగారి ఉత్తరం రాస్తాను''

''ఆయన ఒప్పుకోకపోతే?''

''ఒప్పుకుంటారు''

ఒకే మాట ఆమె ఎందుకు మళ్ళీ ళ్ళీ అడు గుతోందో అర్థం కాలేదు.

''నేను... నేను నాన్నగారికి ఉత్తరం రాయాలి'' తప్పించుకోవడానికి చూశాను.

''ఆయనకి రాయడం, మీరు ఒప్పు కుంటే తనకేం అభ్యంతరం లేదని చెప్పడం కూడా జరిగిపోయింది''

''ఇప్పుడు మంచి టైము. బయలుదే రండి'' కులకర్ణి కంగారు పెట్టారు.

తర్వాత... తర్వాత చెప్పడానికి ఏమీ లేదు. సౌగంధికి, నాకు పెళ్ళయింది. ఆమెను చేసుకుని నేను సుఖపడ్డానో లేదో చెప్పలేను. సౌజన్యను పోగొ ట్టుకొని చాలా బాధపడ్డాను. ఇంజనీరింగా ఉద్యోగం మానేసి అహోబలరావుగారి ఆస్తికి, వాళ్ళ అమ్మాయికి 'కేర్‌టేకర్'గా మిగిలిపో యాను. అన్నింటిని మించి కులకర్ణి మా ఫ్యాక్టరీలో వాటాదారుడు కావడం ఒక ముఖ్యమైన విషయం.

ఇంతలో ఫోన్ మోగింది. ఇంట్లో ఎవరూ లేరు. నా ఏకాంతానికి భంగం లేదనుకున్నాను. కానీ... ఈ ఫోన్ సంగతి మర్చిపో యాను.

# హలో ఫ్రెండ్

**వి.గణేష్‌కుమార్**
చదువు:బి.యస్సీ, వయసు:21సం.లు, హాబీలు:చెస్, అడ్రస్:వి.గణేష్‌కుమార్, సన్నాఫ్ మాణిక్యం, రామారెడ్డి, సదాశివనగర్, నిజామాబాద్-503144

**ఎం.శ్రీనివాసరావు**
చదువు:పదవతరగతి, వయసు:15సం.లు, హాబీలు:కవితలు రాయడం, అడ్రస్:ఎం.శ్రీనివాసరావు, లక్ష్మీవాడ, పెనుమల్లె, కాట్రేనికోన-533222

**ఎల్.పవన్‌కుమార్**
వయసు:18సం.లు, హాబీలు:కంప్యూటర్ గేమ్స్, అడ్రస్:ఎల్.పవన్‌కుమార్, ఇం.నెం:16-13-7, కామరాజు స్ట్రీట్, భీమవరం-534201

**పి.స్వప్న**
చదువు:బి.కాం, వయసు:21సం.లు, హాబీలు:పుస్తక పఠనం, అడ్రస్:పి.స్వప్న, ఇం.నెం:13-18, ఇందిరానగర్ కాలనీ, జోగిపేట, అందోల్-502270

**ఎన్.రాజేష్‌బాబు**
చదువు:ఇంటర్, వయసు:17సం.లు, హాబీలు:బాస్కెట్‌బాల్, అడ్రస్:ఎన్.రాజేష్‌బాబు,
...ల్లపల్లె, రాజాసాహెబ్ పేట, ...రుమామిళ్ల-516505

**బి.లక్ష్మీనారాయణ**
చదువు:పదవతరగతి, ...యసు:23సం.లు, హాబీలు:కలం ...హం, అడ్రస్:బి.లక్ష్మీనారాయణ, ...న్నాఫ్ బి.పెద్దనర్సప్ప, నస...ారు-509135

**సి.వి.సురేష్**
చదువు:ఇంటర్, హాబీలు:పుస్తక ...నం, అడ్రస్:సి.వి.సురేష్, సన్నాఫ్ ...ష్ణయ్య, గొడుగుమానిపల్లె, ...ద్యాణంపల్లె, పెను...ార్-517126

**బి.మంజునాథ్**
చదువు:బి.ఏ, ...యసు:22సం.లు, ...బీలు:ఊహాలోకంలో విహరిం...ం, అడ్రస్:బి.మంజునాథ్, ...న్నాఫ్ రంగాచారి, ...నెం:11-440, ఆర్.కె.స్ట్రీట్, ఓల్డ్ ..., పలమనేరు-517408

**కె.సురేష్‌కుమార్**
చదువు:డిప్లమో ఇన్ మల్టీమీ...యా, హాబీలు:మ్యూజిక్, ...స్:కె.సురేష్‌కుమార్, ఎ-2, ఎపి...
ఇఆర్ఎల్ కాలనీ, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500030

**వి.రమేష్**
చదువు:ఇంటర్, హాబీలు:చెస్, అడ్రస్:వి.రమేష్, ఇం.నెం:3-188, కేసముద్రం, వరంగల్

**మజ్జికుమార్**
చదువు:బి.ఏ, వయసు:28సం.లు, హాబీలు:కలం స్నేహం, అడ్రస్:మజ్జికుమార్, శారదా స్టూడియో, కుంచాగౌరి టెంపుల్, మెయిన్‌రోడ్, అనకాపల్లి-531001

**అజయ్**
చదువు:ఎం.ఏ, వయసు:28సం.లు, హాబీలు:కలం స్నేహం, అడ్రస్:అజయ్, ఇం.నెం:14-76, ధర్మవరం స్ట్రీట్, యలమంచిలి-531055

**ఎస్.నాగేశ్వరరావు**
చదువు:ఐటిఐ, వయసు:20సం.లు, హాబీలు:క్రికెట్, అడ్రస్:ఎస్.నాగేశ్వరరావు, కేరాఫ్ సిరెక్స్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్, గుండ్లమాచనూర్, హత్నూర్, మెదక్ జిల్లా

**ఎం.ఇన్న**
చదువు:ఇంటర్, వయసు:17సం.లు, హాబీలు:చెస్, అడ్రస్:ఎం.ఇన్న, సన్నాఫ్ వెంకటరమణ, ఆర్.బి.పట్నం పోస్ట్, పెద్దాపురం-533437

**యన్.దౌలత్‌రాజ్**
చదువు:ఇంటర్, హాబీలు:చెస్, అడ్రస్:యన్.దౌలత్‌రాజ్, గోపాల్‌పేట, ఎల్లారెడ్డి-503108

**వి.రాంభూపాల్ ఆచారి**
చదువు:పదవతరగతి, వయసు:23సం.లు, హాబీలు:కలం స్నేహం, అడ్రస్:వి.రాంభూపాల్ ఆచారి, మాన్‌దొడ్డి, ఉప్పల్‌క్యాంప్, ఆలంపూర్-509135

**ఎస్.శ్రీనాథ్**
చదువు:ఎం.ఏ, వయసు:24సం.లు, హాబీలు:పుస్తక పఠనం, అడ్రస్:ఎస్.శ్రీనాథ్, ఇం.నెం:16-11-6421, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్-500060

**ఎన్.లోకేష్ శివార**
చదువు:బి.ఏ, వయసు:29సం.లు, హాబీలు:పత్రికా పఠనం, అడ్రస్:ఎన్.లోకేష్ శివార, మారగొడనహళ్లి పోస్ట్, మాండ్య జిల్లా-571446, కర్నాటక

---

లది కులాంతర వివాహం అని చెప్పింది. ...దుకు మీవాళ్ళు ఒప్పుకుంటారో లేదో అనుకుం...

''అవును... అదేమాట పదే పదే అం...''

''అలా తను అన్నాకైనా మీరు మీవాళ్ళు ఒప్పుకోకపోయినా పెళ్ళి చేసుకుంటానని ... నగలి గారా?''


నేను ఆశ్చర్యపోయాను. ఇంతవరకూ నాకు ఈ ఆలోచన రాలేదు.

''ఈ విషయాలన్నీ తెలిసి మీరైనా నాకు ఎందుకు చెప్పలేదు'' అన్నాను. నిజంగానే చాలా బాధగా వుంది. సౌజన్యకు నా అభిప్రాయం చెప్పినరోజే సౌగంధికి నాకు పెళ్ళిచూపులు జరిగాయి. ఆలోచించుకొనే అవకాశం యివ్వకుండా కులకర్ణి నన్ను 'డైరెక్టు' చేశాడు.

అహంకారం, అతిశయం గల సౌగంధికి, కాస్త మొహమాటం, నెమ్మదితనం గల నేను సరియైన జోడీ అనీ, అందువలన ఆహోబలరావుగారి ఆస్తి, అమ్మాయి కూడా 'జాగ్రత్తగా' వుంటాయని కులకర్ణి చెప్పివుంటాడు.

ఈ 'సాయం' చేసినందుకు కులకర్ణి లాంటి సామాన్య వ్యక్తి మా ఫ్యాక్టరీలో వాటాదారుడు కావడం... ఇవన్నీ యిప్పుడు తెలుస్తున్నాయి.

అప్పుడే తెలిస్తే...




నా ఆలోచనల్లో నేనుండగానే...

''ఎందుకు చెప్పాలి తేజా... మీరేం అనాయకులు కాదే! చదువుకుని ఉద్యోగం చేస్తున్నారు. అందం, హోదా అన్నీ వున్నాయి. ఎన్ని వున్నా ధైర్యం లేని మనిషి జీవితం ఇలాగే వుంటుంది. నవరసాలు గల ఒక కావ్యం మన మనసు. జీవితం అనే నాటక రంగం మీద అది రాణించాలంటే పిరికితనం అనే 'యవనిక'ను తొలగించాలి. ఎన్ని వున్నా మీలాంటి పిరికి వాడిని చేసుకోనందుకు మా సౌజన్యను నేను మెచ్చుకుంటూ వుంటాను... సరే వస్తాను. మీ దీపక్‌నైనా ఈ వాతావరణానికి దూరంగా పెంచండి''

ఇన్నేళ్ళ తర్వాత నా మనసుకూ నాకూ వున్న 'తెర' తొలగిపోయింది. కానీ అందువల్ల ప్రయోజనం...?

✪